# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

**పత్రికా ప్రకటన.** **తేదీ.03.11.2025.**

**జయహో మహిళా అన్న నగర పోలీసు కమిషనర్**
**శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ మహిళా కప్ ను సాధించిన నేపధ్యంలో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ నందు సంబరాలు.

మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసిన నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు..

ది.02.11.2025 తేదీన ప్రపంచ మహిళా కప్ లో ధక్షిణాఫ్రికా మహిళా క్రికెట్ జట్టును ఓడించి ఒన్ డే లలో ప్రపంచ కప్ గెలుచుకున్న సంధర్బంగా ఈ రోజు పోలీసు కమిషనర్ వారి కార్యలయం నందు పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు మహిళా పోలీసు అధికారులు, పోలీసు క్రీడాకారులు మరియు సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

ఈ సంధర్బంగా నగర పోలీసు కమిషనర్ గారు మాట్లాడుతూ......... ముందుగా ప్రపంచ మహిళా కప్ ను సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు తలుచుకుంటే ఏ రంగంలోనైనా ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని సవాళ్ళు ఎదుర్కొన్నా కూడా తన సంకల్పాన్నే ఆయుధంగా చేసి కచ్చితంగా సాధిస్తారు అని చెప్పడానికి ఈ ప్రపంచ కప్ ఒక నిదర్శనం అని తెలియజేశారు. అదేవిధంగా ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ నందు విధులు నిర్వహించు మహిళా సిబ్బందిలోని క్రీడాకారులందరిని కూడా వారి వారి క్రీడల్లో నైపుణ్యం పెంపొంధిచడానికి ప్రత్యేకంగా అవసరమైన అన్నీ ప్రోత్సాహకాలు అంధిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ సందర్బంగా మహిళా సంబంధిత నేరాలు ముఖ్యంగా పోక్సో కేసులలో, మహిళలు మరియు చిన్న పిల్లలపై జరిగే దాడులు, సైబర్ నేరాల జరుగకుండా ఉండటానికి ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి జాతీయ స్థాయి మహిళా

క్రీడాకారులను బ్రాండ్ అంబాసిడర్స్ గా ఏర్పాటు చేసుకుని ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. వచ్చే సంక్రాంతి సంబరాల నేపథ్యంలో మహిళలలో ఉన్న క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి డిసెంబర్ నెలలో రూరల్ ఏరియాలలో మండల మరియు జిల్లా స్థాయిలలో మహిళలకు వాలీబాల్, కోకో, క్రికెట్, హాండ్ బాల్, బ్యాట్ మింటన్, కబడ్డీ, రన్నింగ్ మొదలైన క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారితోపాటు, డి.సి.పి. శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి ఐ.పి.ఎస్. గారు, ఎ.సి.పి.లు శ్రీమతి కె.లతాకుమారి గారు, శ్రీమతి స్రవంతి రాయ్ గారు, మహిళా ఎస్.ఐ.లు, మహిళా పోలీసు క్రీడాకారుణులు మరియు మహిళా సిబ్బంది పాల్గొనారు

* * *